మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం
16 సెప్టెంబర్ 2026
పేజీలు : 6
@mvaartanews
www.mivaartanews.com

# భక్తి ఆనందం చిన్నారుల సందడి.





**– నారాయణ సత్తుపల్లిలో ఘనంగా వినాయక చవితి వేడుకలు.**

**సత్తుపల్లి సెప్టెంబర్15 మీ వార్త అర్ సి:** సత్తుపల్లి భక్తి, ఆనందం, చిన్నారుల సందడితో నారాయణ సత్తుపల్లి పాఠశాలలో వినాయక చవితి వేడుకలు వైభవంగా జరిగాయి. విఘ్నేశ్వరుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం చిన్నారులు ఉత్సాహంగా ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని వేడుకలకు మరింత శోభను తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఏజీఎం రామ్కీ విద్యార్థులు, ఉపాధ్యాయులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పిల్లలు విద్యతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవడం ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రధానోపాధ్యాయులు రామ్మూర్తి మాట్లాడుతూ, మన పండుగలు ఆధ్యాత్మికతతో పాటు ఐక్యత, సంతోషం, సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయని తెలిపారు. పండుగల ప్రత్యేకతను విద్యార్థులకు వివరించి, వారు ఉత్సాహంగా పాల్గొనడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. వేడుకల సందర్భంగా పాఠశాల ప్రాంగణం భక్తి, ఆనందంతో నిండిపోయింది. విద్యార్థుల ఉత్సాహభరితమైన ఆటపాటలు, సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ క్రాంతి, కోఆర్డినేటర్లు ప్రవీణ్, వినోద లక్ష్మి, నీలిమ, ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మట్టి గణపతితో భక్తిశ్రద్ధలతో 24వ శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలు.





**సత్తుపల్లి సెప్టెంబర్ 15 మీ వార్త టౌన్ రిపోర్టర్:** సత్తుపల్లి పట్టణంలోని శ్రీ ప్రసన్న గణపతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 24వ శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలు సోమవారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. సత్తుపల్లి గణపతి ఉత్సవ కమిటీ, భక్తుల సహాయ సహకారాలతో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలు ఈ నెల 14 నుంచి 22వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఉత్సవాల అనంతరం సెప్టెంబర్ 23న గణపతి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ శ్రీ ప్రసన్న గణపతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది మట్టి గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించడం విశేషంగా నిలుస్తోంది. మట్టి విగ్రహాలను ప్రోత్సహించడం ద్వారా పర్యావరణానికి మేలు చేకూరడంతో పాటు భక్తుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.

నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమాలు, సాయంత్రం ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం ప్రతిరోజూ అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేసినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్న అనంతరం అన్నప్రసాదాన్ని స్వీకరించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. అన్నప్రసాద సేవలో స్వాములు, దసరా ఉత్సవ కమిటీ మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొని సేవలందిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నప్రసాద వితరణను క్రమబద్ధంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రెహనా బేగం కమల్ పాషా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద కౌంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు ఆమెకు స్వాగతం పలికారు. గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఆధ్యాత్మిక సేవలతో పాటు అన్నప్రసాద సేవను అందించడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. శ్రీ ప్రసన్న గణపతి ఆలయానికి ప్రత్యేక చరిత్ర ఉందని నిర్వాహకులు తెలిపారు. 2003లో సర్వజనుల కోసం ఆలయ నిర్మాణానికి సంబంధించిన కార్యక్రమాలు ప్రారంభమైనట్లు పేర్కొన్నారు. అనంతరం ఆలయ అభివృద్ధితో పాటు ప్రతి సంవత్సరం గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది 24వ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు వివిధ సేవా కార్యక్రమాలను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు వివరించారు. ఉత్సవాల విజయవంతానికి గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, స్వాములు, మహిళా సభ్యులు, ట్రస్ట్ ప్రతినిధులు, భక్తులు సహకరిస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం స్వీకరించాలని నిర్వాహకులు కోరారు.

# తేగడ లో భక్తిశ్రద్ధలతో గణపతి నవరాత్రి మహోత్సవం ప్రారంభం.





**– పండగ వాతావరణంలో పీట్ల మీద ప్రత్యేక పూజల్లో పాల్గొన్న దంపతులు.**

**చర్ల సెప్టెంబర్ 15 మీ వార్త ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తేగడ గ్రామంలో సోమవారం నాడు శ్రీ వరసిద్ధి విఘ్నేశ్వర ఆలయం వద్ద గణపతి నవరాత్రి మహోత్సవాలు సోమవారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన మట్టి గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ దాత మద్దిబోయిన ముత్యాలు దంపతులుపీటలపై కూర్చొగా ఇందులోని భాగంగా దినసరపు తిరుపతిరెడ్డి దంపతులు పీట్ల మీద కూర్చొగా పూజ కార్యక్రమాన్ని పంతులుగారు ప్రారంభించారు. పూజలు అందుకుంటున్నటువంటి మట్టి విగ్రహాన్ని కాకర్లపూడి రామ వెంకట లక్ష్మీ నరసింహ వర్మ రాజు, సిరి చందన, సాన్విక దాతలు అందించారు. అదేవిధంగా గణపతి నవరాత్రుల సందర్భంగా లడ్డూ ప్రసాదాన్ని కాంద్రపు వెంకటరెడ్డి దంపతులు, జమ్ముల మురళీకృష్ణ దంపతులు సమర్పించారు. మొదటి రోజు పూజా కార్యక్రమానికి గ్రామస్తులు, దాతలు, పెద్దలు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేయగా, భక్తులు స్వీకరించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల ప్రారంభంతో తేగడ గ్రామం భక్తి, ఆనందోత్సాహాలతో పండగ వాతావరణాన్ని సంతరించుకుంది. గ్రామంలో నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు యూత్ ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

## రజక వృద్ధ దంపతులకు పండ్లు ఆర్థిక చేయూత



**చర్ల సెప్టెంబర్ 15 మీ వార్త ప్రతినిధి:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తేగడ గ్రామానికి చెందిన రజక వృద్ధ దంపతులను ఆదుకునేందుకు సోమవారం నాడు పలువురు దాతలు ముందుకు వచ్చారు. వృద్ధ దంపతుల పరిస్థితిని తెలుసుకున్న ఎస్కే షాజహాన్, కరక సత్తిబాబు, శిరిగిడి వీరన్న కలిసి రూ.1,000 నగదు ఆర్థిక సాయం అందించడంతో పాటు పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా వృద్ధ దంపతులకు తమ వంతు సహాయాన్ని అందించడం సంతోషంగా ఉందని వారు తెలిపారు. ఆపదలో ఉన్న పేదలు, వృద్ధులకు ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైన మేరకు సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. ఈ సందర్భంగా దాతలకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## 17 బహుమతులతో చైతన్య టెక్నో స్కూల్ టాప్.

**– చైతన్య టెక్నో స్కూల్ నుండి జోనల్ గేమ్స్‌కు 24 మంది విద్యార్థులు అర్హత.**



**సత్తుపల్లి సెప్టెంబర్ 15 మీ వార్త ఆర్ సి:** సదాశివపాలెం పాఠశాలలో ముగిసిన ఆటల పోటీలలో 18 బహుమతులు సాధించి చైతన్య టెక్నో స్కూల్ టాప్‌లో నిలిచిందని పాఠశాల ప్రిన్సిపాల్ వై. మురళీకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులకు మండల స్థాయిలో సదాశివపాలెం ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఆటల పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు 18 బహుమతులు గెలుచుకోవటమే కాకుండా, సత్తుపల్లి మండల స్థాయిలో "చాంపియన్‌షిప్" టైటిల్‌ను కైవసం చేసుకున్నరూ. ఇది రెండవ సారి. మండల స్థాయి ఆటల పోటీలలో అన్ని విభాగాలలో పాల్గొన్న విద్యార్థులు 4 ప్రథమ, 8 ద్వితీయ, 6 తృతీయ స్థానాలతో అగ్రభాగాన నిలిచారన్నారు. అదేవిధంగా 24 మంది విద్యార్థులు జోనల్ గేమ్స్‌కు అర్హత సాధించటం ఆనందంగా ఉందన్నారు. పాఠశాలలో గేమ్స్, స్పోర్ట్స్‌కు ప్రత్యేక పిరియడ్స్‌ను కేటాయించి, అనుభవజ్ఞులైన వ్యాయామ ఉపాధ్యాయులు చే ప్రత్యేక తర్ఫీదు ద్వారా ఈ ఘనత సాధించినట్లు మురళీకృష్ణ తెలిపారు. "చాంపియన్‌షిప్" టైటిల్‌ను సాధించడంలో కీలక పాత్ర పోషించిన విద్యార్థులకు, వ్యాయామ ఉపాధ్యాయులు ఎన్. ప్రభాకర్ వి సురేంద్ర ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ఆర్. సుజాత, ఆర్. రాకేష్, ఎం. రవికుమార్, వై. ఉష, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మురికి నీటి గుంటలలో ఆయిల్ బాల్స్ విడుదల.

**– ముచ్చర్ల లో దోమల నివారణకు చర్యలు.**

**– సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ.**



**కామేపల్లి సెప్టెంబర్ 15 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామం లో దోమల నివారణకు సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వ ర్యంలో సిబ్బంది మంగళవారం తగు చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగా గ్రామంలో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించా రు. మురికి నీటి గుంటలలో ఆయిల్ బాల్స్ ను వది లారు. క్లోరినేషన్ పనులు చేపట్టారు. ఈ కార్యక్ర మంలో పంచాయతీ కార్యదర్శి పి.అనురాధ, అం గన్వాడి సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## టేకుల తండా పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేసిన సర్పంచ్ జర్పల రెడ్డి.

**– విద్యార్థులకు టై, బెల్టులను అందజేసిన ఉపాధ్యాయు డు సపావట్ కిషన్.**



**కామేపల్లి సెప్టెంబర్ 15 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండలం టేకుల తండా ప్రభుత్వ గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్, టై, బెల్ట్ లను మంగళవారం పంపిణీ చేశారు. పంపిణీ చేయడం జరిగినది. సర్పంచ్ జరపల రెడ్డి చేతుల మీదుగా వాటిని పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు యూనిఫామ్ వేసుకోవడం ద్వారా ధనిక, పేద జాతీయ, మతం లాంటి విభేదాలు లేకుండా అందరూ సమానమే అని భావించి అందరూ చదవాలి అందరూ ఎదగాలని కోరారు. టై, బెల్టు లను ఉపాధ్యాయులు సపావట్ కిషన్ తయారు చేయించ డం జరిగింది. ఈ కార్యక్రమం లో హెచ్ఎం టి.వీరన్న, ఎం రాజా నాయక్, పంచాయతీ కార్యదర్శి విజయ్, గ్రామ దీపిక ఎస్.ప్రమీల, మౌనిక, విద్యార్థుల తల్లిదండ్రులు అశోక్, మహేష్, సోనియా, భద్రు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన కెప్టెన్ బంజర సర్పంచ్.



**కామేపల్లి సెప్టెంబర్ 15 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామం లో లబ్ధి దారులకు స్మార్ట్ రేషన్ కార్డులను సర్పంచ్ ఆరెం అచ్చమ్మ మంగళవారం పంపిణీ చేశారు.అనంతరం సర్పంచ్ అచ్చమ్మ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఈ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందుతాయి అన్నారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా గ్రామ అభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తూ కెప్టెన్ బంజర పంచాయతీన ముందుకు తీసుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిపిఓ వెంకన్న,సెక్రటరీ రామ్‌లాల్, రేషన్ డీలర్ విజయ్, ఉపసర్పంచ్ పవన్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కామేపల్లి శివాలయం పునర్నిర్మాణ పనులు పరిశీలించిన చంద్రకాళి ప్రసాద్ మాతాజీ.





**కామేపల్లి సెప్టెంబర్ 15 మీ వార్త ప్రతినిధి:** మండల కేంద్రమైన కామేపల్లి లో సుమారు నాలుగు కోట్లతో పునర్నిర్మాణం చేస్తున్న శివాలయాన్ని మంగళవారం వన ఆశ్రమ పీఠాధిపతి యోగిని చంద్రకాళి ప్రసాద్ మాతాజీ పరిశీలించారు. పూర్తిగా శిల్పాలతో నిర్మిస్తున్న కట్టడాన్ని చూసి అభినందించారు. గ్రామంలో కోట్లాది రూపాయలు ఖర్చుతో గురు హరిహర మహా క్షేత్రం నిర్మించుకోవ డం గ్రామస్తుల పుణ్య ప్రదామని అభివర్ణించారు. లోక కళ్యాణం కోసం ప్రతి నెల జరిగే చండీయాగం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు జరుపుకోవడం విశేషమని, ఆలయ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసుకునేందుకు దాతలు ముందు రావాలని విజ్ఞప్తి చేశారు. తొలుత మాతాజీని పూర్ణ కుంభంతో భక్త మండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ, ఆలయ అర్చకులు సాయి రామకృష్ణ సాంప్రదాయబద్ధంగా స్వాగ తం పలికారు.ఈ కార్యక్ర మంలో దమ్మాలపాటి శివాజీ, గొట్టుపర్తి నాగభూషణ రావు, బండి శ్రీనివాస్,కేశ గాని నాగయ్య, మనోజ్ కుమార్, గుగ్గిళ్ళ రవి, రఘు కుమార్, నరసింహ, కోటగిరి రాము, డాక్టర్ పూజల శివకృష్ణ, నాగు బండి హనుమంతరావు, అమిరిబోయిన తిరుపతయ్య,పి. నరసింహారావు, మహిళలు, భక్తులు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను అడ్డుకున్న సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ..



**దుమ్ముగూడెం సెప్టెంబర్ 15 మీ వార్త ప్రతినిధి:**
దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం ఎస్బిఐ బ్యాంకు సమీపంలో నిన్న రాత్రి 7గంటల సమయంలో చర్ల నుండి వస్తున్న ఓవర్ లోడ్ ఇసుక లారీ ఢీకొని మద్ది రాము మృతి చెందడం జరిగింది ఈ ఘటనపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ను అడ్డుకొని. మృతుని కుటుంబానికి కోటి రూపాయల నష్ట పరిహారం ఇవ్వాలని, లక్ష్మీ నగరం రోడ్డుమీద రాస్తారోకో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ మట్ట నరసింహారావులు మాట్లాడుతూ రోడ్లు వేసే వరకు ఇసుక లారీలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ లిసిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో లక్ష్మీనగరం రోడ్డుపై కలెక్టర్‌ను అడ్డుకుని రాస్తారోకో నిర్వహించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యమే ఈ మరణానికి కారణమని మండిపడ్డారు. తక్షణమే ఇసుక లారీలు ఆపాలని భద్రాచలం నుండి వెంకటాపురం వరకు నూతన రోడ్లు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు లేనియెడల భద్రాచలం దుమ్ముగూడెం చెర్ల వెంకటాపురం గ్రామాల ప్రజలు ఐక్యం చేసి రోడ్లమీద రాస్తారోకులు ధర్నాలు బందులు నిర్వహిస్తామని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీగా పాలకులను అధికారులను హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి విప్లవ ధన్యవాదాలు తెలియజేస్తూ మరణించిన మద్ది రాము కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాం.

# ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యంగా అధికారులు పనిచేయాలి: కలెక్టర్ అంకిత్.





- భూ రికార్డుల్లో పూర్తి స్పష్టత తీసుకురావాలి.
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి.
- యంగ్ ఇండియా పాఠశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి.
- విధుల్లో నిర్లక్ష్యంపై ఆర్ఐ, ఎంపీడీవోపై చర్యలకు ఆదేశాలు.

**దుమ్ముగూడెం సెప్టెంబర్ 15 మీ వార్త ప్రతినిధి:**
దుమ్ముగూడెం మండలం మల్కానపల్లి, చిన్నబండిరేవు గ్రామాల్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు, సేవలు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయడంతో పాటు, పరస్పర సమన్వయంతో పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మల్కానపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ సర్వే పనులను కలెక్టర్ అంకిత్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి పరిశీలించారు. సుమారు 2 కిలోమీటర్లు అటవీ ప్రాంతం గుండా నడిచి క్షేత్రస్థాయిలో సర్వే పనుల పురోగతిని పరిశీలించారు. గ్రామ సరిహద్దులు, భూముల విస్తీర్ణం, ఎంజాయర్ల వివరాలు, పాత రెవెన్యూ రికార్డులు, క్షేత్రస్థాయి కొలతలు, రీ సర్వే పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ సరిహద్దుల నిర్ధారణ పూర్తయినప్పటికీ రీ సర్వే ప్రక్రియ పెండింగ్‌లో ఉండటంపై కలెక్టర్ సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పాత రికార్డులు, మ్యాప్‌లు, క్షేత్రస్థాయి కొలతలను సమన్వయం చేసి భూ రికార్డుల్లో పూర్తి స్పష్టత తీసుకురావాలని సూచించారు.
సర్వే పరిధిలో సుమారు 120 మంది ఎంజాయర్లు ఉన్నట్లు అధికారులు వివరించగా, వారి సంఖ్య, భూ వివరాలు, పట్టాదారు పాసుపుస్తకాల పరిస్థితి, రీ సర్వే పురోగతిపై కలెక్టర్ సంబంధిత ఆర్ఐను ప్రశ్నించారు. అయితే ఆర్ఐ సరైన వివరాలను, ప్రాథమిక సమాచారాన్ని స్పష్టంగా అందించలేకపోవడంతో కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. భూ రికార్డులు, సర్వే వివరాలపై క్షేత్రస్థాయి అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సంబంధిత ఆర్ఐపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అటవీ ప్రాంతాలకు సంబంధించిన పాత సర్వే రికార్డులు, సరిహద్దుల వివరాలను అటవీ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని రీ సర్వేను వేగవంతం చేయాలని సూచించారు. దుమ్ముగూడెం మండలంలో మొత్తం 8 గ్రామాల్లో భూ రీ సర్వే చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.
ఇప్పటివరకు 5 గ్రామాల సరిహద్దుల నిర్ధారణ పూర్తికాగా, 3 గ్రామాల్లో గ్రామసభలు పూర్తయ్యాయని, లింగాపురం పరిధిలో సుమారు 250 ఎకరాల్లో రీ సర్వే జరుగుతున్నట్లు వివరించారు. మిగిలిన పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు.
మల్కానపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి, లబ్ధిదారుల వారీగా నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాల సంఖ్య, వారికి నిర్వహించిన సర్వే వివరాలను ఎంపీడీవో వివేక్ చంద్రను అడిగి తెలుసుకునే ప్రయత్నంలో సరైన సమాచారం అందించలేకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం, సరైన సమాచారం అందించకపోవడంపై ఎంపీడీవోకు చార్జ్‌మెమో జారీ చేసి, 24 గంటల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ప్రయోజనం అందేలా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని నిరంతరం పర్యవేక్షించి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.
చిన్నబండిరేవు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల భవనాలు, తరగతి గదులు, వసతి గృహాలు, ఇతర మౌలిక వసతుల నిర్మాణ పురోగతిని పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వసతి, భోజనం, క్రీడలు, ఇతర అవసరమైన సౌకర్యాలు సమగ్రంగా అందేలా క్యాంపస్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు. నిర్మాణ పనులను వేగవంతం చేయడంతో పాటు నాణ్యతా ప్రమాణాలు, సాంకేతిక నిబంధనలు, ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.
ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ యంత్రాంగం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ అంకిత్ అన్నారు . ప్రతి అధికారి తన పరిధిలోని పనులపై పూర్తి అవగాహన కలిగి, క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ అశోక్ కుమార్, ఎంపీడీవో వివేక్ చంద్ర, ఆర్ఐ, సర్వే అధికారులు, రెవెన్యూ, గృహ నిర్మాణ, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# కరువు పరిస్థితుల నుండి రైతును కాపాడాలి.

- చెరువులు నిండక బీడువారిన పోలాలు.
- నిషేధిత జాబితాలో పేదలభూములకు విముక్తి కల్పించాలి - రైతు సంఘం.

**కారేపల్లి సెప్టెంబర్ 15 మీ వార్త ప్రతినిధి:** ఎల్ నినో ప్రభావం మూలంగా వచ్చిన కరువు పరిస్థితులతో రైతు సాగుకు సాగటం లేదని కురువు నుండి రైతును ఆదుకోవటానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు కోరారు. రైతు సంఘం మండలకమిటీ సమావేశం మంగళవారం మండల అధ్యక్షులు ముండ్ల ఏకాంబరం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బొంతు రాంబాబు మాట్లాడుతూ తీవ్ర నీటి ఎద్దటితో చెరువునిండక పోవటంతో పోలాలు బీడు వారాయన్నారు. కరువు పరిస్థితులలో రైతలనుఆదుకోవల్సిన బాధ్యత ప్రభుత్వమైనే ఉందన్నారు. ప్రస్తుత శాసన సభ సమావేశాలలో కరువు పరిస్థితులపై చర్చించి. ఎకరాకు రూ.20 వేల పరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణి, కామేపల్లి మండలాల రైతులు వర్షాధార చెరువులే తప్ప ఎలాంటి సాగు వనరులులేవన్నారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లు ఇస్తామని పాలకులు ఊరిస్తున్నారు తప్ప నీళు రప్పించటానికి నిధులు కెటాయింపులు జరపటం లేదన్నారు. చిత్తశుద్ది ఉంటే వెంటనే నిధులు కెటాయించి సింగరేణి, కామేపల్లి మండలాల సాగు నీటి సమస్యనుతీర్చాలన్నారు. ఏజన్సీమండలాలలో గిరిజన,గిరిజనేతపేద రైతులు భూములున్నా పట్టాలుకాని వారు 30శాతం మంది ఉన్నారన్నారు. వీరికి ప్రభుత్వ పరంగా ఎలాంటి సాయం అందకపోగా ఎరువులు తెచ్చుకోవటానికి కూడా ఇబ్బందులు పడుతున్నారన్నారు. యూరియా, ఇతర ఎరువులకోసం సుబాబుల్, జామాయిల్ వేసినరైతులను బ్రతిమిలాడుకోవల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. ఎరువుల యాప్ తో రైతులను ఇబ్బందులకు గురి చేయటమే తప్ప ప్రభుత్వానికి ఆదనంగావచ్చిన ప్రయోజనం ఏమిటో అర్థం కావటం లేదన్నారు. సింగరేణి మండంలో రేలకాయలపల్లి, బాజుమల్లాయిగూడెం, మాణిక్యారం, కోమట్లగూడెం, ఉసిరికాయలపల్లి రెవిన్యూ గ్రామాలలో పేద రైతుల భూములు నిషేధిత జాబితాలో చోటుచేసుకొని ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిషేధిత జాబితా భూములున్నరైతులకు బ్యాంకు రుణాల దగ్గర నుండి అవసరానికి అమ్మటానికి వీలు లేని పరిస్థితి ఉందన్నారు. చట్ట సభలలో నిషేధిత భూములపై ఆరోపణలు, ప్రత్యారోపణలు తప్ప ప్రజల సమస్యలపై చర్చించే తీరిక లేకుండా పోయిందన్నారు. రైతాంగ సమస్యలపై దశలవారి ఉద్యమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలోరైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దుగ్గి కృష్ణ, ఇంజం నాగభూషణం, మండల కార్యదర్శి వజ్జా రామారావు, నాయకులు పాపినేని నాగేశ్వరరావు, కరపటి సీతారాములు, ఎస్.కె.సైదులు, పిప్పాల కృష్ణ, బారు నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

# మండపాలలో కొలువుతీరిన గణనాథులు.

- వాడ వాడల వినాయకునికి ప్రత్యేక పూజలు.





**కారేపల్లి సెప్టెంబర్ 15 మీ వార్త ప్రతినిధి:** గణాలకు అధిపతి అయిన వినాయకుడు జన్మించిన సందర్భంగా 9 రోజుల పాటు జరుపుకునే గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ మండపాలలో కొలువుతీరిన గణనాథులకు ప్రత్యేక పూజలు బుధవారం ప్రారంభమయ్యాయి. వినాయక చవితి సందర్భంగా తమ పిల్లలకు మంచి విద్యాభ్యాసం సమకూరాలని కోరుతూ ఇళ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. గ్రామాల్లో పోటీలు పడి ప్రతి వార్డులోను కూడా మండపాలు ఏర్పాటు చేసుకొని పూజలు నిర్వహించారు. ప్రధమంగా విఘ్నేశ్వరుని పూజించడం వల్ల తాము చేయబోయే పనులలో ఎలాంటి విఘ్నాలు కలగకుండా ఉంటాయని భక్తులు విశ్వసిస్తారు. మండపాల్లో వినాయకుడిని కొలువు దీర్చి,ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించిన తర్వాత,ఎంతో ఘనంగా గణపయ్యను గంగమ్మ ఒడికి చేరుస్తుంటారు. బొక్కలతండ గ్రామములో సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు -విజయ దంపతుల అధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి పుజా కార్యక్రమాలు నిర్వహించారు.
మండలంలోని మాదారం సీతారామ ఆలయం కారేపల్లి ,బీసీ కాలనీ, మాణిక్యారం, గుడి తండా , గాదెపాడు, ఎర్రబోడు, ముత్యాల గూడెం, చీమలపాడు, గాంధీనగర్ తదితర గ్రామాలతో పాటు మండలంలోని మిగిలిన గ్రామపంచాయతీలలో వాడవాడల మండపాలు నిర్మించి ,గణేష్ విగ్రహాలను కొలువు తీర్చారు. ఈ సందర్భంగా మండపాలలోని గణేష్ విగ్రహాల వద్ద పలువురు దంపతులు పీటలపై కూర్చొని, అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు . మండపాలలోని గణనాథున్ని అత్యంత భక్తిశ్రద్ధలతో కొలుస్తూ,ఆట పాటలతో సందడి చేస్తూ,ఈ 9 రోజులు భక్తి పారవశ్యంలో మునిగిపోతారు. పలు గ్రామాలలో అన్నదాన కార్యక్రమాలను సైతం నిర్వహించి, ఆ గణనాథుడి ఆశీస్సులు పొందుతున్నారు. కుల, మతాలకు అతీతంగా ఆగణనాథుని అందరూ పూజించడం విశేషంగా చెప్పుకోవచ్చు.

# పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన సర్పంచ్.





**కారేపల్లి సెప్టెంబర్ 15 మీ వార్త ప్రతినిధి:** పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని బజ్జ తండా గ్రామ సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు అన్నారు. సింగరేణి మండల పరిధిలోని భజ్య తండా గ్రామపంచాయతీ పరిధిలో విద్యార్థుల సంక్షేమం, పాఠశాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ కార్యక్రమాలు నిర్వహించారు. భజ్య తండా గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు చేతుల మీదుగా బొక్కలతండా ఎంపీపీఎస్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు షూస్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విద్యార్థులకు స్వయంగా షూస్ అందజేసి, వారి చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందించడం ద్వారా వారు మరింత ఉత్సాహంగా పాఠశాలకు హాజరై విద్యలో రాణించేలా ప్రోత్సహించాలన్నారు. అనంతరం సర్పంచ్ చేతుల మీదుగా పాఠశాల ఆవరణలో పూల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పచ్చదనం పెంపొందించడం ద్వారా పాఠశాల వాతావరణాన్ని ఆహ్లాదకరంగా మార్చడంతో పాటు విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో మొక్కలు నాటినట్లు తెలిపారు. విద్యార్థుల సంక్షేమం, పాఠశాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణకు గ్రామపంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విజయలక్ష్మి, మంగీలాల్, అంగన్వాడీ టీచర్ రజని, విద్యార్థులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించిన.





- ఆదివాసి ఆణిముత్యం నాగ దుర్గ కు ఘనంగా సన్మానం.
- టిఏజిఎస్ జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య.

**దుమ్ముగూడెం సెప్టెంబర్ 15 మీ వార్త ప్రతినిధి:** దుమ్ముగూడెం మండలం మారాయి గూడెంలో జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ 1st క్లాస్ కోర్టు నందు జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించిన సోడి నాగ దుర్గ కు హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో మారాయి గూడెం గ్రామస్తులు పెద్ద ఎత్తున సన్మానం చేయడం జరిగింది అనంతరం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ తోడం తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన ఈ సన్మాన సభలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ సోడి నాగ దుర్గ తల్లిదండ్రులు నిరుపేద ఆదివాసి కుటుంబానికి చెందిన సోడి ధర్మయ్య (లేటు) శాంతమ్మ (సమ్మక్క)ల ఏకైక పుత్రిక కుమారి సోడి నాగ దుర్గ ను ఎంతో కష్టపడి చదివించిన తల్లిదండ్రులకు అదేవిధంగా భద్రాచలం జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు నందు జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం పొందిన నాగ దుర్గ కు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి నిరుపేద కుటుంబంలో జన్మించిన భవిష్యత్తులో అంచలంచలుగా సీనియర్ అసిస్టెంట్ గా మరియు సూపరింటెండెంట్ స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా ఆమెను అభినందించారు అదేవిధంగా ఉద్యోగం చేస్తూనే లా చదివి ఆ తర్వాత జడ్జి స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా గ్రామస్తులందరూ కోరుతున్నారు. న్యాయ శాఖలో ఉద్యోగం పొందడం అనంటే గొప్ప విజయం గా భావిస్తూ భవిష్యత్తులో జూనియర్ అసిస్టెంట్ క్యాటగిరి 8 నుండి మొదటి ప్రమోషన్ క్యాటగిరి7 మూడవ ప్రమోషన్ క్యాటగిరి 1 సూపరింటెండెంట్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ స్థాయికి ఎదగాలని కోరుతున్నాం ఇవన్నీ పొందాలన్నా డిపార్ట్మెంటల్ టెస్టులను ఉత్తీర్ణత సాధించవలసి ఉంటుంది అని ఈ సందర్భంగా నాగ దుర్గ కు సందేశం ఇచ్చారు ఈ కార్యక్రమంలో నాగ దుర్గ తల్లి సోడి శాంతమ్మ (సమ్మక్క) పెద్దమ్మ మడకం అచ్చమ్మ, గ్రామ పూజారి కారం కొమరయ్య, సొందే అర్జున్, సున్నం వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్ సొందే తాయిలమ్మ, ఎర్రయ్య, ఎండి అజీజ్, పాస్టర్ జలకం గంగరాజు, సురేష్, జగదీష్, కారం వెంకటేశ్వర్లు, వీరస్వామి, శాంతమ్మ, పిచ్చమ్మ, తోడు జయలక్ష్మి, రామమ్మ, పద్మ, చంటి, సలీం. జస్వంత్, కార్తీక్, ఇంకా గ్రామస్తులందరూ పాల్గొన్నారు

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ సమరశంఖం.

- ప్రజా సమస్యలపై పంచాయతీల వారీగా ఉద్యమాలకు కార్యాచరణ.
- చర్లలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ రావులపల్లి రాంప్రసాద్.







**చర్ల సెప్టెంబర్ 15 మీ వార్త ప్రతినిధి:** కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, బీఆర్ఎస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ రావులపల్లి రాంప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం చర్ల మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ దొడ్డి తాతారావు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రావులపల్లి రాంప్రసాద్, మాజీ ఇన్‌చార్జ్ మనే రామకృష్ణ హాజరై నాయకులు, కార్యకర్తలకు పార్టీ బలోపేతంపై పలు సూచనలు చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనపై నిరసన కార్యక్రమాలను చేపట్టి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గతంలో మండలంలో చేపట్టిన కార్యక్రమాలను విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా భద్రాచలం, దుమ్ముగూడెం ప్రాంతాల్లో ఇసుక లారీల కారణంగా జరుగుతున్న ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, తాలిపేరు నీటితో కాలువలను నింపాలని, భద్రాచలం నుంచి చర్ల వరకు రహదారి పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై పంచాయతీల వారీగా కార్యక్రమాలు చేపట్టి ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ, బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులకు సూచించారు. ప్రతి కార్యకర్త ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల పార్టీ కో-కన్వీనర్ ఐనవోలు పవన్, సీనియర్ నాయకులు ఎస్‌డీ అజీజ్, యడ్ల రామదాసు, కాకి అనిల్, కుప్పాల నిరంజన్, తోటపల్లి మాధవరావు, గోరింట్ల వెంకటేశ్వరరావు, ఎన్నమూరి సృజన్, గాదంశెట్టి కిషోర్, పాసిగంటి సంతోష్, ఎస్కే షాదిక్, కారం కన్నారావు, అలవాల కృష్ణ, కనుకు వీరభద్రం, వేములవాడ కృష్ణతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కామేపల్లి మండల వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులుగా దేరంగుల తిరపయ్య

- ఉపాధ్యక్షులుగా చల్లా వెంకన్న ఎన్నిక

**కామేపల్లి, సెప్టెంబర్ 15 మీ వార్త ప్రతినిధి :** కామేపల్లి మండలం మద్రిగూడెం గ్రామం లోని అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం ఆఫీసులో అఖిల భారత సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ రాయల రమణయ్య ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో సంఘ మండల నూతన కమిటీని ఎన్నికచేశారు. మండల అధ్యక్షులుగా దేరంగుల తిరపయ్య,ఉపాధ్యక్షులుగా చల్లా వెంకన్న,గౌరవ అధ్యక్షులుగా శివరాత్రి మల్లయ్య,యూత్ అధ్య క్షులు చల్లా రమేష్,కార్యదర్శిగా తురక బిక్షం లు ఎన్నికయ్యారు. అదే విధంగా జిల్లా కార్యవర్గ సభ్యులుగా రాయల వీరన్న,దేవేండ్ల నాగేశ్వర రావు,బండి యల్లయ్య,చల్ల వీరన్న,చల్ల రాజు, రాయల రాఘవయ్య లు ఎన్నికయ్యారు. సంఘ అభివృద్ధికి, సభ్యుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బండి నాగేశ్వరరావు, చల్లా వీరన్న,రాయల అయోధ్య తదితరులు పాల్గొన్నారు.



## వినాయక మండపంలో ప్రత్యేక పూజలు

- అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న గుడిపూడి



**కారేపల్లి సెప్టెంబర్ 15 మీ వార్త ప్రతినిధి:** సింగరేణి మండల పరిధిలోని రామకృష్ణాపురంలో మంగళవారం వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమల రావు సందర్శించి, వినాయకుడిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పిట్టల మధు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, భక్తులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా గుడిపూడితిరుమల రావు మాట్లాడుతూ, విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రామకృష్ణాపురం గ్రామ ప్రజలతో పాటు సింగరేణి మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి--సమృద్ధితో జీవించాలని ఆకాంక్షించారు.వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో ఐక్యత, సోదరభావం, ఆధ్యాత్మిక భావనను మరింత పెంపొందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వొరికొర్ల వీరభద్రం, షేక్ హాజిమియా, పొట్లకాయల మహేష్, సామినేని తిరుపతి రావు, పిట్టల మధు, అడప వెంకటేశ్వర్లు, సంతోష్, సురేష్, చిన్న వెంకన్న, సాయికుమార్, కళ్యాణ్, కార్తీక్, చింతకాయల రామకృష్ణ, వాసు రమేష్, దొడ్డ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ కిట్ల పంపిణీ.

**ములకలపల్లి సెప్టెంబర్ 15 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** రైతు




నేస్తం కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయ కిట్ల పంపిణీ ములకలపల్లి రైతు వేదికలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ కార్యక్రమం ప్రకృతి వ్యవసాయ క్లస్టర్ గా మూకమామిడి గ్రామం ములకలపల్లి రైతు వేదికల్లో కిట్లు పంపిణీ చేసిన మూకమామిడి సర్పంచ్ కోర్స ఆదిలక్ష్మి మరియు తిమ్మంపేట సర్పంచ్ తుర్రం శ్రీను. ఈ రోజు రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పథకం కింద రైతులకు ప్రకృతి వ్యవసాయం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయం చేయడానికి ముందుకు వచ్చిన రైతులకు కిట్లను పంపిణీ చేయడం జరిగినది.ములకలపల్లి మండలంలోని మూకమామిడి గ్రామాన్ని ప్రకృతి వ్యవసాయ క్లస్టర్ గా గుర్తించడం జరిగింది అని మండల వ్యవసాయ అధికారి అరుణ్ బాబు తెలియజేశారు. ఈ క్లస్టర్ లో 125 మంది రైతులతో 125 ఎకరాలలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్నట్టు తెలియజేశారు. ఈ రోజు 125 మంది రైతులకు తెలంగాణ ప్రభుత్వం అందించినటువంటి ప్రకృతి వ్యవసాయ కిట్లను మూకమామిడి సర్పంచ్ కోర్స ఆదిలక్ష్మి మరియు తిమ్మంపేట సర్పంచ్ తుర్రం శ్రీను చేతుల మీదగా పంపిణీ చేయడం జరిగింది. మూకమామిడి సర్పంచ్ కోర్స ఆదిలక్ష్మి మాట్లాడుతూ.. రైతులందరూ ప్రకృతి వ్యవసాయంపై మొగ్గుచూపాలి అని కోరారు. తిమ్మంపేట సర్పంచ్ తుర్రం శ్రీను మాట్లాడుతూ అధిక రసాయన ఎరువులు మరియు పురుగు మందులను తగ్గించి నేలలను మరియు రైతుల ఆరోగ్యలను కాపాడుకోవాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రాహుల్, సూరిబాబు, రైతులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పట్టని కాంగ్రెస్.

- ఇసుక లారీల వల్ల రోడ్లు ధ్వంసం.
- ప్రాణాలు పోతున్న పట్టించుకోని ప్రభుత్వం.
- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు..



**దుమ్ముగూడెం సెప్టెంబర్ 15 మీ వార్త ప్రతినిధి:** దుమ్ముగూడెం మండలం లోని ఏజెన్సీ ప్రజల అభివృద్ధి పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఈరోజు ములకపాడులోని వైయస్ భవన్ లో ఎలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన జరిగిన మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ రోజు రోజుకి రహదారి మరణాలు పెరిగిపోతున్న ప్రభుత్వం కనీస స్పందన లేకుండా వ్యవహరిస్తుందని, ఇసుక లారీలు వల్ల రోడ్లు పాడైపోయి ఆ పాడైపోయిన రోడ్లమీద అనేకమంది ప్రమాదాల్లో మరణించిన ప్రభుత్వం మొద్దు నిద్రపోతుందని ఆరోపించారు. డబ్బులు శాంక్షన్ అయితే రోడ్డు కాంట్రాక్టు ఎందుకు మొదలుపెట్టలేదని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ వైఖరి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో సిపిఎం పార్టీ ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. ఇసక లారీ వల్ల ప్రాణాలు కోల్పోయిన మద్ది రామి రెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే ఆ కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేసియ చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య, మర్మం చంద్రయ్య, ఎలమంచి శ్రీనుబాబు, కొరసా చిలకమ్మ బొల్లి సత్యనారాయణ, ఎండి బేగ్, గోవర్ధన్, సమ్మక్క, కాక కృష్ణ, సోయం వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకులు మహమ్మద్ ముస్తఫా కు జాతీయ సేవారత్న పురస్కారం.

**కొత్తగూడెం సెప్టెంబర్ 15 మీ వార్త ఆర్ సి:** ఇన్ఫాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వారి 15వ వార్షికోత్సవ సభ బెంగళూరులో నిర్వహించడం జరిగినది వివిధ రంగాల్లో పనిచేస్తున్నస్వచ్ఛంద సంస్థల వందమంది ప్రతినిధుల ఆహ్వానం పలికినది ప్రత్యేక ఆహ్వానితునిగా రామవరం పరిరక్షణ కమిటీ అధ్యక్షునికి మహమ్మద్ ముస్తఫా కి ఆహ్వానం అందగా వార్షికోత్సవ సభలకు వెళ్లడం జరిగినది ఈ సభలో



మొహమ్మద్ ముస్తఫా పరిరక్షణ కమిటీ అధ్యక్షులుమాట్లాడుతూజాతీయ భావం తో కూడుకొని మనిషి జీవన విధానం ఉండాలని మనిషిని మనిషిగా గౌరవించే సమాజాన్ని నిర్మాణానికి నేటి యువత ప్రధానంగా ముందుకు కదలాలని పిలుపునివ్వడం జరిగినది తన ఊరిలో తాను నిర్వహించిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఉత్తర ఉద్యమం కాను ఈ పునస్కారం అందివ్వడం తనకు ఆనందంగా ఉందని ఈ పురస్కారం నాది కాదు నా గ్రామ ప్రజలది అని వారు తెలిపినారు రాబోయే రోజుల్లో మరిన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాల కు ఈ పునస్కారం ప్రోత్సాహంగా అనిపిస్తుందని వారు అన్నారు తన సేవలను గుర్తిస్తూ సంస్థ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ అయిన ఎస్ శివ రాజు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది ఈ పునస్కారం. ఐ . ఆర్. ఎస్ కస్టమ్స్ అధికారి డాక్టర్ జల్లి విద్యాధర్ ధర్మవరపు నరేందర్ రెడ్డి సంస్థ అధ్యక్షులు సోమల శివరాజు చేతులమీదుగా అందుకోవడం జరిగినది.

## హరిత దీక్ష బాలుడు ఎం డి అఫాన్ జైదీకి జాతీయ పురస్కారం.



**కొత్తగూడెం సెప్టెంబర్ 15 మీ వార్త ఆర్ సి:** ఇంపాక్ట్ అంతర్జాతీయ సంస్థ 15వ వార్షికోత్సవ సభ కర్ణాటక బెంగళూరులో నిర్వహించారు ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో సేవా కార్యక్రమాలు చేస్తున్న సేవకులకు జాతీయ పురస్కారం అందించడం జరిగినది, భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోధీ చే 114వ మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రశంసలు పొందిన మొక్కల కె ఎన్ రాజశేఖర్ ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపకులు గత 7 సంవత్సరముల నుండి క్రమం తప్పకుండా రోజుకు ఒక మొక్క నాటుతూ పర్యావరణం పై అవగాహన కల్పిస్తూ చిన్నారులకు, హరిత దీక్ష ఇప్పిస్తూ ప్రజలను ప్రపంచ పర్యావరణ పరిరక్షణ పై చైతన్యం కల్పించే విధంగా కార్యక్రమాలు శ్రీకారం చేపడుతున్న తరుణంలో వారి వద్ద ప్రకృతి హరిత దీక్ష తీసుకొని గత నాలుగు సంవత్సరాల నుండి మొక్కలు నాటుతూ పంచుతున్న కార్యక్రమాలు సామాజిక మాధ్యమాల్లో తిలకించి హరిత దీక్ష బాలుని ఎం డి అఫాన్ జైదీ నీ గుర్తించి ఇంపాక్ట్ ఇంటర్ నేషనల్ ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సోమల శివరాజు బెంగళూరుకి అవార్డు తీసుకోవాలని ఆహ్వానం పలికారు ,ఈ బాలుడినీ ప్రత్యేకంగా సత్కరిస్తూ బాల్యంలో పర్యావరణం కొరకు కృషి చేస్తూ వీపున మొక్క (సిలిండర్) - ముక్కుకు ఆక్సిజన్ మాస్క్ పెట్టుకొని ప్రజల మధ్యన తిరుగుతూ పర్యావరణం పై అవగాహన కల్పించడం ఎంతో అభినందనీయ విషయమని ఈ కార్యక్రమానికి విచ్చేసిన వివిధ సేవా సంస్థల ప్రతినిధులు బాలుడు ని ప్రశంసించారు బెంగుళూరు లోనే మొక్కలు కొనుగోలు చేసి అవార్డు గ్రహీతలకు ఒక్కొక్క మొక్క హరిత దీక్ష తరుపు నుండి బహుమతిగా ఇవ్వడం జరిగినది కార్యక్రమములో బాలుడు మొక్కలు అందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది బాలుడికి అవార్డు రావడంతో సంఘం వెంకట పుల్లయ్య హరిత దీక్ష వ్యవస్థాపక అధ్యక్షులు మొక్కల రాజశేఖర్ అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షులు తూముల శ్రీనివాసు మొక్కల వెంకటయ్య ప్రకృతి ఆశ్రమ నిర్వాహకులు జి.సుగుణ రావు పారంపర్య వైద్యులు తెలంగాణ సెక్రెటరీ రామంజి శీను ప్రకృతి ప్రేమికులు దశరథ్ రిజువా ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

## వాడవాడలావినాయక చవితి గణపతి ఉత్సవాలు.



**- పటేల్ బస్తి ప్రాంగణంలోఘనంగా నిర్వహించిన విజయ విఘ్నేశ్వర పూజా కార్యక్రమం.**

**కొత్తగూడెం సెప్టెంబర్ 15 మీ వార్త ఆర్ సి:** గత కొన్ని సంవత్సరాలు నుండి రామవరం పటేల్ బస్తి ప్రాంతంలో యువకులు అత్యంత ఉత్సాహంతో అంగరంగ వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తూ ఉంటారు, ఈ సంవత్సరం కూడా భక్తి శ్రద్ధలతో గణేష్ మండపం ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమ నిర్వహకులు కొమ్ము రవీందర్, చింతల రాజేష్, చింతల కళ్యాణ్, రాసపల్లి శ్రీనివాస్, రాసపల్లి రామకృష్ణ, కోడూరి హరిప్రసాద్, గౌండ్ల రామకృష్ణ, బుర్ర సత్యనారాయణ గౌడ్, అర్జున్ షాబుద్దీన్, బుర్ర దీపక్ తదితరులు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు

# రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరించాలి.





**- ఉమ్మడి ఖమ్మం జిల్లా రైస్ మిల్లర్ల సంఘం.**

**ఖమ్మం సెప్టెంబర్ 15 మీ వార్త ప్రతినిధి:** రైస్ మిల్లర్ల సమస్యలను పరిష్కరించాలని, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న తనిఖీలు, విధిస్తున్న పెనాల్టీలను నిలిపివేయాలని జిల్లా రైస్ మిల్లర్ల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అధికారుల తనిఖీల పేరుతో వేధింపులు, బియ్యం స్వీకరణలో జాప్యం, బకాయిల చెల్లింపులో నిర్లక్ష్యం తదితర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర రైస్ మిల్లర్ల సంఘం పిలుపు మేరకు ఈ నెల 11వ తేదీ నుంచి నిరవధిక బంద్ నిర్వహిస్తున్నట్లు జిల్లా సంఘం అధ్యక్షుడు బొమ్మ రాజేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సంఘం ప్రతినిధులు ఖమ్మం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చౌక్‌లో నిరసన చేపట్టారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం మిల్లర్ల సమస్యలపై వాస్తవ పరిస్థితులను పరిశీలించి, సంఘం ప్రతినిధులతో చర్చలు జరిపి తక్షణమే పరిష్కారం చూపాలని వారు విజ్ఞప్తి చేశారు. కేటాయింపులకు మించి ధాన్యం సరఫరా ఖమ్మం జిల్లాలో 2023--26 ఖరీఫ్ టన్నేజీ ప్రకారం మిల్లర్లకు 2,40,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కేటాయించాల్సి ఉండగా, 3,60,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అదనంగా కేటాయించి సరఫరా చేశారని సంఘం ప్రతినిధులు తెలిపారు. అందులో 1,08,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే బియ్యంగా మార్చినట్లు పేర్కొన్నారు. మిగిలిన ధాన్యంలో 80,000 మెట్రిక్ టన్నులను ఆరు నెలల అనంతరం భారత ఆహార సంస్థకు సరఫరా చేసేందుకు కేటాయించారని తెలిపారు. మిగిలిన ధాన్యానికి ఇప్పటికీ కేటాయింపులు లేకపోవడంతో మిల్లర్ల వద్దే నిల్వ ఉందని వివరించారు. ధాన్యం నాణ్యతలో వ్యత్యాసంతో నష్టం ప్రభుత్వం సరఫరా చేసిన ధాన్యంలో 17 శాతం తేమతో పాటు ముక్కతాలు, ఇతర నాణ్యతా లోపాలు ఉన్నాయని మిల్లర్లు తెలిపారు. అయితే భారత ఆహార సంస్థ, పౌరసరఫరాల సంస్థలకు 14 శాతం తేమతో కూడిన బియ్యాన్ని అందించాల్సి వస్తోందని పేర్కొన్నారు. ధాన్యం, బియ్యం నాణ్యత ప్రమాణాల్లో వ్యత్యాసం కారణంగా మూడు శాతం మేర నష్టాన్ని మిల్లర్లే భరించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గోదాముల కొరతతో బియ్యం స్వీకరణలో జాప్యంప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం అందుకున్న 15 రోజుల్లోగా బియ్యాన్ని సరఫరా చేయాల్సి ఉన్నప్పటికీ, పౌరసరఫరాల సంస్థ, భారత ఆహార సంస్థ గోదాముల్లో నిల్వ సామర్థ్యం లేకపోవడంతో బియ్యం స్వీకరణలో నెలల తరబడి జాప్యం జరుగుతోందని మిల్లర్లు తెలిపారు. కొన్ని సందర్భాల్లో 10 నెలల వరకు బియ్యం స్వీకరించకుండా ఆలస్యం చేస్తున్నారని ఆరోపించారు. గోదాముల కొరత వల్ల బియ్యం సరఫరాలో ఆలస్యానికి మిల్లర్లను బాధ్యులను చేసి పెనాల్టీలు, వడ్డీలు చెల్లించాలని ఒత్తిడి చేయడం సరికాదని పేర్కొన్నారు. గోదాముల్లో తగిన నిల్వ సామర్థ్యం కల్పించి, మిల్లర్ల వద్ద ఉన్న బియ్యాన్ని సకాలంలో స్వీకరించాలని కోరారు. తనిఖీల పేరుతో ఇబ్బందులు పెట్టొద్దు మిల్లుల్లో తనిఖీలు నిర్వహించే సమయంలో మిల్లర్ల అభ్యంతరాలు, వివరణలను పరిగణనలోకి తీసుకోకుండా అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని సంఘం ప్రతినిధులు ఆరోపించారు. బియ్యం నిల్వల్లో తేడాలు ఉన్నాయంటూ డబ్బులు చెల్లించాలని ఒత్తిడి చేయడంతో పాటు, కొన్ని సందర్భాల్లో క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నారని తెలిపారు. లెక్కల్లో తేడాలు ఉన్నట్లు గుర్తించినప్పుడు మరోసారి లెక్కింపు చేయాలని కోరినా అధికారులు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం తనిఖీలు నిర్వహించి, మిల్లర్లకు తమ వాదన వినిపించే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. బియ్యం దిగుబడిలో నష్టాలు ధాన్యం మరపట్టించే సమయంలో ధాన్యం రకాన్ని బట్టి బియ్యం, నూకలు, పొట్టు తదితర ఉప ఉత్పత్తులు లభిస్తాయని మిల్లర్లు తెలిపారు. నిబంధనల ప్రకారం ప్రతి ధాన్య రకం నుంచి పూర్తిస్థాయిలో బియ్యం దిగుబడి రావడం సాధ్యం కాదని వివరించారు. బియ్యం దిగుబడి తక్కువగా వచ్చిన సందర్భాల్లో అదనంగా ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వ సంస్థలకు బియ్యం సరఫరా చేయాల్సి వస్తోందని, దీనివల్ల మిల్లర్లు ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. దిగుబడి విషయంలో ధాన్యం రకం, నాణ్యత, తేమ శాతం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని నిబంధనలను రూపొందించాలని కోరారు. బియ్యం స్వీకరణలో ఆలస్యంతో అదనపు ఖర్చులుబియ్యం సరఫరా చేసిన తరువాత భారత ఆహార సంస్థ, పౌరసరఫరాల సంస్థలు 15 నుంచి 20 రోజుల వరకు బియ్యాన్ని స్వీకరించడంలో జాప్యం చేస్తున్నాయని మిల్లర్లు తెలిపారు. బియ్యం స్వీకరించిన అనంతరం కూడా దిగుమతి ప్రక్రియకు మరో మూడు నుంచి ఐదు రోజులు పడుతోందని పేర్కొన్నారు. ఈ సమయంలో రవాణా వాహనా...

# శ్రీరామ్ నగర్ తండా లో తెలంగాణ తొలి సీఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం.

**- గిరిజనులకు రిజర్వేషన్ పెంచిన ఘనత బిఆర్ఎస్ దే.**

**- బిఆర్ఎస్ హయాంలోనే గిరిజనుల అభ్యున్నతి**

**- అంతోటి అచ్చయ్య, అజ్మీర బన్సీలాల్**





**కామేపల్లి సెప్టెంబర్ 15 మీ వార్త ప్రతినిధి:** తెలంగాణ తొలి సీఎం, బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు చిత్రపటానికి బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రామకృష్ణాపురం పంచా యితీ ఉప సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ సారథ్యంలో మంగళవారం గిరిజనులు, పార్టీ శ్రేణులు పాలాభిషేకం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత గిరిజన అభ్యున్నతే ధ్యేయం గా గిరిజనుల రిజర్వేషన్ శాతాన్ని 6 నుండి 10 శాతానికి పెంచి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆర్కే పురం పంచాయతీ పరిధిలోని శ్రీరామ్ నగర్ తండాలో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, ఆర్కే పురం ఉపసర్పంచ్ అజ్మీర బ న్సీలాల్ మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతికి పాటుపడిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ దే అన్నారు. గిరిజనుల రిజర్వేషన్ శాతాన్ని పెంచి బిఆర్ఎస్ పార్టీ వారి అభివృద్ధి సంక్షేమానికి పాటుపడిందని అన్నారు. కెసిఆర్ చేసిన అభివృద్ధి, మేలును గిరిజనులు ఎన్నటికీ మరువరని అన్నారు. ఘనంగా నిర్వహించిన ఈ పాలాభి షేకం కార్యక్రమంలో పార్టీ నాయకులు తాటిపల్లి నరసింహారావు, భూక్యా చింతామణి, భూక్యా శ్రీను, ఆంగోత్ రాందాస్, బానోత్ బావుసింగ్, వాంకుడోత్ నరేష్, భూక్యా నందు, ధరవత్ ఈరు, భూక్యా నాగ, అజ్మీరా ఉశేన్న, భూక్యా మోహన్ లాల్, భూక్యా అశోక్, గుగులోత్ సుధాకర్, జర్పల భాస్కర్, వాంకుడోత్ నాగ, పార్టీ సోషల్ మీడియా మండల ఇన్చార్జి గండమాల చందర్ రావు, గిరిజనులు తదితరు లు పాల్గొన్నారు.

# పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి కెసిఆర్ కి పోలిక ఎక్కడిది

**- జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గింజల నరసింహారెడ్డి**



**కామేపల్లి, సెప్టెంబర్ 15 మీ వార్త ప్రతినిధి:** మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్నవి నిరాధార ఆరోపణలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గింజల నరసింహారెడ్డి మంగళవారం అన్నారు.
ప్రజల కోసం అనునిత్యం పనిచేస్తూ కేవలం1 రూపాయి జీతం తీసుకుంటున్న గొప్ప నాయకులు పొంగులేటి పై నిరాధార ఆరోపణలు చేయ డం బిఆర్ఎస్ పార్టీకే చెల్లిందని అన్నారు.
కోట్ల రూపాయల జీతం తీసుకుంటూ ప్రజల సమస్యలను గాలికి వదిలేసి ఫాంహౌస్ లో జీవితం గడపుతున్న కేసిఆర్ కు పొంగులేటి గారికి పోలిక ఎక్కడ వుంది అన్నారు. కెసిఆర్ హయంలో తీసుకువచ్చిన ధరణి అంతా లోపభూయిష్టం, ధరణి తీసుకువచ్చి ప్రజల ఆస్థులకు రక్షణ లేకుండా చేసారని పేర్కొన్నారు.
ధరణి స్తానంలో భూ భారతి తీసుకువచ్చి ప్రజల ఆస్తుల రక్షణే ప్రధాన భాధ్యత పనిచేస్తున్న పొంగులేటి పై బిఆర్ఎస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు.
22ఏ ఈ రోజు కొత్తగా ప్రజా ప్రభుత్వంలో తిసుకువచ్చినది కాదని బిఆర్ఎస్ నేతలు గుర్తుంచుకోవాలని ఇది వారి హయం నుండే కొనసాగుతావున్నది,దానిని సవరణ చేసేందుకు పొంగులేటి నిర్వరమంగా, నిరంతరయంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల చేత ఏన్నుకోబడి ప్రజల దేవాలయం అసెంబ్లిలో ప్రజా సమస్యలపై చర్చించకుండా మాక్ అసెంబ్లి పేరుతో వారికి వారే సభ నిర్వహించుకోవడం, తెలంగాణ ప్రజల అశయాలు,అకాంక్షలను దెబ్బతిసే విధంగా ఉన్నందున్న ఆ విషయం పై ప్రభుత్వం,స్పికర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని కోరారు.
ప్రజా ప్రభుత్వంలో ఆరు గ్యారెంటిలు ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాం అని, పేదవాడికి అవసరమైన ఉచిత విద్యుత్,ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు,సన్నబియ్యం, మహిళ సంఘాలకు వడ్డిలేని ఋణాలు, మహిళ సంఘాలకు బస్సులు, ఆర్ధికంగా బలోపేతం చేసేందుకు,మహిళలకు పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజా ప్రభుత్వంలో పునాది వేసాం అన్నారు. కులాల పేరిట విభజించి లోన్లు ఇస్తా అని చెప్పి గత పదేళ్ళు ప్రజలను మోసం చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీది, కెసిఆర్ ది ఆయన అన్నారు.
బిఆర్ఎస్ నాయకులు ఎన్ని చేసిన ప్రజలు నమ్మె పరిస్థిలో లేరు అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని కోరారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

- శోభాయాత్రలలో కూడా ఎటువంటి ఘర్షణలు జరగకుండా చూడాలి
- నిబంధనలకు అనుగుణం గా నిర్వాహకులు, భక్తులు నడుచుకోవాలి
- కామేపల్లి ఎస్సై పి.శ్రీకాంత్





**కామేపల్లి, సెప్టెంబర్ 15 మీ వార్త ప్రతినిధి :** గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై పి. శ్రీకాంత్ నిర్వాహకులు, భక్తులను కోరారు. శోభయాత్రలలో కూడా ఎటువంటి ఘర్షణలకు తావివ్వొద్దన్నారు.పోలీసు నిబంధనలకు లోబడి నడుచుకోవాలని ఆదేశించారు.కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామ బొడ్రాయి సెంటర్ లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో వినాయకుడిని ఎస్సై పి.శ్రీకాంత్ మంగళవారం సందర్శించారు.ఈ సంద ర్భంగా గణేష్ యువక మండలి సభ్యులను ఉద్దేశించి ఎస్సై మాట్లాడుతూ గ్రామంలో భక్తులందరూ ఐక్యమత్యం గా ఒకే చోట ఏర్పాటు చేయటం చాలా సంతోషకర విషయం అని గ్రామస్తులను,అన్ని రాజకీయ పక్షాల నాయకులను అభినందించారు. నవరాత్రులు పూర్తయిన అనంతరం జరగబోయే గణేశుడు శోభాయాత్ర లో కూడా ఎలాంటి ఘర్షణ వాతావరణం లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పెద్దలను, కమిటీ సభ్యులను కోరారు. అనంతరం గణేష్ మహారాజ్ కి ఎస్సై శ్రీకాంత్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గింజల నరసింహారెడ్డి,ఉపసర్పంచ్ మల్లెల వసంతరావు,వార్డు సభ్యులు ఆలేటి కిరణ్, రజిత, నాయకులు దండుగుల నాగయ్య, గుగులోత్ వీరన్న,ఉత్సవ కమిటీ సభ్యులు,రాజుల వెంకన్న, మల్లెల గౌతం, రాజుల వీరబాబు,మల్లాది కృష్ణ బాబు, కురాకుల మల్లేష్, కొయ్యడ వేణు, బండోజ్ రహీం,సాయి చారి, కొయ్యడ హరీష్,సావిటి సైదులు,కొత్తపెల్లి సాయికుమార్, మాదాల కరుణాకర్, దోస్తుల నవీన్, గింజల వంశి రెడ్డి, అనుమంచినేని చైతన్య, కూరాకుల రామకృష్ణ, పింగళి శరత్ తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెంమిలియన్ ఆధ్వర్యంలో ఘనంగా ఇంజనీరింగ్ డే.



**కొత్తగూడెం సెప్టెంబర్ 15 మీ వార్త ఆర్ సి:** భారత రత్న స్వర్గీయ మోక్షగుండమ్ విశ్వేషరయ్య పుట్టినరోజు సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం మిల్లినియం ఆధ్వర్యంలో ఇంజినీర్స్ డే వేడుకలను పలు శాఖల్లో నిర్వహించడం జరిగింది. విద్యుత్ శాఖ నుంచి జిల్లా సూపరిండిండెంట్ ఇంజనీర్ మహేందర్, డి. ఇ. రంగస్వామి, ఏ. ఇ. పావని, పంచాయతీ రాజ్ శాఖ నుండి డి. ఇ. నాగేందర్, ఇ. ఇ. శ్రీనివాసరావు, ఇరిగేషన్ నుండి శ్రీ రాజశేఖర్ రావు, ఏ. ఇ. శ్రీ శివనాత్ బిఎస్ఎన్ఎల్ నుండి సదయ్య ఎస్. డి. ఇ, డి. వి. రామరాజు జె పి ఓ, సందీప్ సాయికిరణ్ జె పి ఓ బాలకృష్ణ జే టీ ఓ, పరమేశ్వర్ జె టీ ఓ రామవరం సింగరేణి వర్క్ షాప్ నుండి శ్రీనివాస రావు ఎస్ ఈ , సివిల్ సూపెర్వైజెర్ షబ్బీర్ ను ఘనంగా సన్మానించడం జరిగింది, లయన్స్ క్లబ్ మిల్లినియం అధ్యక్షులు లయన్ దోతి బాబురావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో క్లబ్ కార్యదర్శి లయన్ పగడాల నగేష్, లయన్ డిస్ట్రిక్ట్ మెంబెర్స్ లయన్ శాంతయ్య, లయన్ సత్యనారాయణ పితాని, లయన్ గుబ్బల వాసు తదితరులు పాల్గొన్నారు.

## రాపర్తి నగర్ లో గణేష్ నవరాత్రులు.



**ఖమ్మం సెప్టెంబర్ 15 మీ వార్త ప్రతినిధి:** శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత 22 సంవత్సరాల నుండి ఖమ్మం రాపర్తి నగర్లో గణపతి నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ గణేష్ ఉత్సవాల్లో భాగంగా గణపతి పూజకు శెట్టిరంగారావు,సత్యవతి, జవ్వాజి శ్రీనివాసరావు, ఉమారాణి, శ్రీకాంత్ రెడ్డి దంపతులు, గరికపాటి ప్రసాద్, రజని, జనార్దన్ దంపతులు పీటల మీద కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తాళ్లూరి సోమయ్య, ఆకుతోట ఉపేందర్, నాంపల్లి శంకరయ్య, వెంకటనారాయణ, చిలకా కోటయ్య, నాగరాజు, ఎస్ వి చారి, భావు సింగ్, రాపర్తి నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో గణపతిని పూజించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

## 12 వ జాతీయ గోండి కోయ భాషా ప్రామాణీకరణ, డిక్షనరీ వర్క్ షాప్ ఆహ్వాన పత్రికలు భద్రాచలం ఐటీడీఏ పీవో, బి. రాహుల్ ఆవిష్కరణ.






**భద్రాచలం సెప్టెంబర్ 15 మన మీ వార్త:** 2026 అక్టోబర్, 2 నుండి 6 వరకు 5 రోజుల పాటు జర్గనున్న జాతీయ స్థాయి కోయ గోండి భాషా ప్రామాణీకరణ, డిక్షనరీ వర్క్ షాప్ ఆహ్వాన పత్రికలు భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాహుల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కన్వీనర్ మడివి నెహ్రూ మాట్లాడుతూ.. ఈ వర్క్ షాప్ కి భద్రాచలం ఐటీడీఏ అతిధ్య సహకారం అంధిస్తుండగా, జాతీయ గోండి కోయ భాషా ప్రామాణికరణ, డిక్షనరీ మరియు రికగ్నైషన్ సమన్వయ కమిటీ సమన్వయం చేస్తూ ఆర్గనైజ్ చేస్తుంది. ఈ కార్యక్రమానికి ఆంధ్రా, తెలంగాణతోపాటు, చ్ఛత్తిస్గడ్, ఒడిశా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఝూర్కండ్, అస్సాం మొత్తం 8 రాష్ట్రాల నుండి సుమారు 120 మంది కోయ గోండి ప్రతినిధులు హాజరవనున్నారు. అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐ టి డి ఏ ప్రతినిధి కోంద్రు వీరాస్వామి, సీనియర్ కోయ భాషా రిసోర్స్ పర్సన్ పాయం వెంకటరత్నం, కారం దారయ్య, ఇర్ప రాధాకృష్ణ మూర్తి, కాక రాజు, కణితి రామకృష్ణ, వీసాల శ్రీలక్ష్మి, మడివి గురుత్వ, మడివి సూక్ష్మ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17న శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమం.

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం సెప్టెంబర్ 15 మీ వార్త ప్రతినిధి:** సెప్టెంబర్ 17న ఉదయం 9 గంటలకు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో శ్రీ విరాట్ విశ్వకర్మ చిత్ర పటానికి పుష్పమాలంకరణ చేయడం జరుగుతుందని, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ కులస్తులు, కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# విదేశీ ఆదాయంలో ప్రపంచంలోనే నెంబర్ 1 స్థానంలో నిలిచిన భారత్!



విదేశాలలో స్థిరపడిన భారతీయులు తమ మాతృభూమికి పంపే నగదు గడిచిన దశాబ్దకాలంలో గణనీయంగా పెరిగింది. ఈ విషయంలో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో నిలిచింది. గత ఏడాది భారత్‌కు ఏకంగా 151 బిలియన్ డాలర్ల రెమిటెన్సులు (దాదాపు రూ.14.47 లక్షల కోట్లు) అందాయని ఐక్యరాజ్యసమితికి చెందిన ఇంటర్నేషనల్ ఫండ్ ఫర్ అగ్రికల్చరల్ డెవలప్‌మెంట్ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. 2016లో ఈ రెమిటెన్సులు 63 బిలియన్ డాలర్లుగా ఉండగా.. పదేళ్ల వ్యవధిలో ఏకంగా రెండున్నర రెట్లు పెరగడం గమనార్హం. ఇది ప్రవాస భారతీయులు తమ కుటుంబాలకు వ్యక్తిగతంగా పంపే సొమ్ము మాత్రమేనని, ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులు (ఫీణ×ం) లేదా ఇతర సంస్థాగత బదిలీలు ఇందులో కలవవని నివేదిక స్పష్టంచేసింది. ప్రపంచవ్యాప్తంగా గత ఏడాది మొత్తం రెమిటెన్సులు 728.6 బిలియన్ డాలర్లకు చేరాయి. భారత్‌లో డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ బలంగా ఉండటమే ఈ వృద్ధికి దోహదపడిందని ఐఎఫ్ఏడీ ప్రశంసించింది. ముఖ్యంగా ఆధార్, యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) వంటి వ్యవస్థల ద్వారా లబ్ధిదారులకు సులభంగా, వేగంగా డబ్బు చేరుతోందని పేర్కొన్నది. బలమైన దేశీయ డిజిటల్ పునాదుల విలువకు ఇది నిదర్శనమని తెలిపింది. "ఈ నిధులు కేవలం కుటుంబాల ప్రాథమిక అవసరాలు తీర్చడానికే కాకుండా.. ఆర్థిక వృద్ధికి, సంక్షోభ సమయాల్లో నిలదొక్కుకోవడానికి కూడా సహాయపడతాయి" అని ఐఎఫ్ఏడీ ప్రెసిడెంట్ అల్వారో లారియో అన్నారు. సరైన ఆర్థిక సేవలు అందుబాటులో ఉన్నప్పుడే ఈ నిధుల ప్రయోజనాలు మరింత ఎక్కువగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. డబ్బు పంపడమే కాకుండా, ప్రవాస భారతీయులు తమ నైపుణ్యం, సాంకేతిక పరిజ్ఞానం, వ్యాపార సంబంధాల ద్వారా కూడా దేశాభివృద్ధికి తోడ్పడుతున్నారని నివేదిక వివరించింది. భారత్‌కు వస్తున్న రెమిటెన్సులలో గల్ఫ్ దేశాల వాటానే అధికమని, ఇది ఒకేసారి అవకాశం, సవాలు కూడా అని హెచ్చరించింది. ఆయా దేశాల్లో ఆర్థిక కార్యకలాపాలు తగ్గితే దాని ప్రభావం కార్మికులు, వారి కుటుంబాలపై పడుతుందని సూచించింది. అయినప్పటికీ ఇటీవలి సంక్షోభాలను తట్టుకుని రెమిటెన్సుల ప్రవాహం స్థిరంగా కొనసాగుతోందని నివేదికలో పేర్కొన్నారు.

## తీవ్రరూపం అవుతున్న 22ఏ

**హైదరాబాద్ :** తెలంగాణలో 22ఏ నిషేధిత జాబితా భూముల సమస్య తీవ్ర రూపం దాల్చిందని, దీనివల్ల లక్షలాది మంది సామాన్య ప్రజలు రిజిస్ట్రేషన్లు కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో 22ఏ భూములపై స్పష్టమైన చారిత్రాత్మక నిర్ణయం వస్తుందని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలిందని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.ఈ అంశంపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కనీస సన్నాహాలు లేకుండా సభకు వచ్చి అరకొర సమాచారంతో సమాధానం దాటవేసే ప్రయత్నం చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో కోటి ఎకరాలకు పైగా భూములను అడ్డగోలుగా 22ఏ జాబితాలో చేర్చిన అధికారులపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. మంత్రి ప్రతిపాదిస్తున్నట్లు, ఇప్పటివరకు తొలగించామంటున్న 47,440 ఎకరాల వివరాలు ఏ గ్రామంలో ఎక్కడున్నాయో బహిర్గతం చేయాలని, మిగిలిన భూములపై తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ హైకోర్టు సిట్టింగ్ జడ్జితో కూడిన ప్రత్యేక కమిటీని నియమించి ధరణి, భూభారతి లొసుగుల వల్ల నష్టపోయిన పేదలకు న్యాయం చేయాలని రఘునందన్ రావు కోరారు. ప్రజా సమస్యలపై నిలదీస్తే బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనంటూ రేవంత్ సర్కార్ బురదజల్లే రాజకీయాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే మొదటి కేబినెట్ సమావేశంలోనే భూ సమస్యలకు పరిష్కారం చూపుతామని ఎంపీ స్పష్టం చేశారు.

# భారీగా పతనమైన స్టాక్ మార్కెట్.. సెన్సెక్స్ 778 పాయింట్లు నష్టం.. నిఫ్టీ 280 పాయింట్లు లాస్




భారత స్టాక్ మార్కెట్ మంగళవారం భారీగా పతనమైంది. బీఎస్ఈ సెన్సెక్స్ 778 పాయింట్లు నష్టపోగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 280 పాయింట్లు నష్టపోయింది. ఉదయం స్టాక్ మార్కెట్ లాభాల్లోనే ప్రారంభమైంది. సెన్సెక్స్ దాదాపు 400 పాయింట్లు పెరగగా, నిఫ్టీ కూడా 100 పాయింట్లు పెరిగింది. సెన్సెక్స్ గరిష్టంగా 75,436.44 పాయింట్లు, కనిష్టంగా 73,994.03 పాయింట్లకు చేరింది. మొత్తంగా ఒక రోజులో 1,442.41 పాయింట్ల పతనాన్ని నమోదు చేసింది. చివరకు ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 777.94 పాయింట్లు (1.04 శాతం) నష్టపోయి 74,003.82 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 279.50 పాయింట్లు (1.19 శాతం) నష్టంతో 23,118.60 వద్ద ముగిసింది. బ్రాడర్ మార్కెట్ కూడా నష్టాల్లోనే ముగిసింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ సెలెక్ట్ ఇండెక్స్ 468.52 పాయింట్లు (2.50 శాతం) నష్టపోగా, బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సెలెక్ట్ ఇండెక్స్ 226.73 పాయింట్లు (2.47 శాతం) నష్టపోయింది. నిఫ్టీ రియాల్టీ, నిఫ్టీ మెటల్ షేర్లు కూడా నష్టపోగా.. నిఫ్టీ ఐటీ షేర్లు మాత్రం భారీగా లాభపడ్డాయి. సెన్సెక్స్ 30 ఇండెక్స్‌లో హెచ్‌సీఎల్ టెక్, టీసీఎస్, టెక్ మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీ, ఇన్ఫోసిస్, హిందుస్తాన్ యునీలీవర్ షేర్లు లాభాల్లో ముగియగా.. ఇండిగో, అదానీ స్పోర్ట్స్, బీఈఎల్, బజాజ్ ఫిన్‌సర్వ్, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 1.30 శాతం పెరిగి 107 డాలర్లకు చేరింది. బంగారం ఔన్స్ ధర 4,273.11 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. రూపాయి విలువ వరుసగా ఐదో సెషన్‌లోనూ బలహీనపడింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 95.96గా ఉంది. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లు కూడా నష్టాల్లోనే ముగిశాయి.

## పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘనతోనే ఏఐసీసీ చర్య

**హైదరాబాద్ :** కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయడం బాధాకరమేనని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. అయితే పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకే ఏఐసీసీ ఈ నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. పార్టీ నిర్దేశించిన హద్దులు దాటితే ఎంతటివారిపైనైనా చర్యలు తప్పవని తేల్చిచెప్పారు.హైదరాబాద్‌లో మంగళవారం మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా మహేశ్‌కుమార్ గౌడ్ పార్టీ అంతర్గత వ్యవహారాలు, ఇటీవలి పరిణామాలపై మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, తనకు మధ్య ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని, పార్టీని సమన్వయంతో ముందుకు తీసుకెళుతున్నామని తెలిపారు.పార్టీ క్రమశిక్షణే అత్యంత ప్రధానం. ఏఐసీసీ నిర్దేశించిన హద్దులు, పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవు" అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. పార్టీలో ఏమైనా సమస్యలు ఉంటే అంతర్గత వేదికలపై చర్చించుకోవాలని సూచించారు. విషయాలను బహిరంగంగా మాట్లాడి క్రమశిక్షణ ఉల్లంఘిస్తే అధిష్ఠానం ఉపేక్షించదని స్పష్టం చేశారు.రేవంత్‌రెడ్డితో కలిసి ప్రజా సంక్షేమం విస్తరణ, తెలంగాణలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని మహేశ్‌కుమార్ గౌడ్ చెప్పారు. తమ మధ్య గ్యాప్ ఉందంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దని కోరారు.కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతోనే తెలంగాణలో పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. సాధారణ కార్యకర్తలకు సైతం పార్టీలో కీలక పదవులు దక్కుతున్నాయని చెప్పారు.




## అక్టోబర్ 2న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానున్న 'అనకాపల్లి' చిత్రం!

భవ్య శ్రీ మూవీ మేకర్స్ మరియు నక్కిన నెరేటివ్స్ పతాకాలపై అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న రా అండ్ రస్టిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'అనకాపల్లి' సినిమా విడుదలకు సర్వం సిద్ధమైంది. అక్టోబర్ 2వ తేదీన ఈ చిత్రాన్ని అత్యంత భారీ స్థాయిలో గ్రాండ్‌గా రిలీజ్ చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ చిత్రంలో నటుడిగా, నిర్మాతగా ప్రముఖ దర్శకుడు త్రినాథరావు నక్కిన మరియు కాండ్రేగుల నాయుడు కీలక పాత్రలు పోషిస్తూ నిర్మాణ బాధ్యతలు కూడా నిర్మించారు. విక్రమ్ సహిదేవ్, సంధ్యా వశిష్ట, తారక్ పొన్నప్ప ప్రధాన తారాగణంగా నటిస్తున్న ఈ సినిమాకు ఖగేష్ తమ్మినేని దర్శకత్వం వహించారు. కాండ్రేగుల కుమార్ రాజా కో-ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తూ, కథ మరియు స్క్రీన్‌ప్లే రూపకల్పనలో తన వంతు సహకారం అందించారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన టీజర్, ట్రైలర్ మరియు పాటలు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను రాబట్టి సినిమాపై భారీ అంచనాలను క్రియేట్ చేశాయి. ముఖ్యంగా, కొద్ది రోజుల క్రితం అనకాపల్లి స్థానిక ప్రజల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ప్రీమియర్ షోకు విశేషమైన స్పందన లభించింది. సినిమా చూసిన స్థానిక ప్రజలు చిత్ర యూనిట్‌కు బ్రహ్మరథం పట్టడంతో మేకర్స్‌లో జోష్ మరింత పెరిగింది. ఈ క్రమంలోనే వినాయక చవితి పండుగను పురస్కరించుకుని విడుదల చేసిన సరికొత్త రిలీజ్ డేట్ పోస్టర్ సినిమాపై క్యూరిసిటీని రెట్టింపు చేసింది. కేవలం తెలుగులోనే కాకుండా, తమిళ భాషలోనూ ఈ సినిమాను ఒకేసారి భారీ ఎత్తున విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థలైన మైత్రి మూవీ డిస్ట్రిబ్యూషన్ ఎల్ఎల్‌పి మరియు పూర్వి డిస్ట్రిబ్యూషన్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని థియేటర్లలోకి తీసుకువస్తున్నాయి. టెక్నికల్ పరంగా కూడా ఈ సినిమా అత్యున్నత ప్రమాణాలతో తెరకెక్కింది. మాయా.వి సినిమాటోగ్రఫీ అందించగా, శ్రీకృష్ణ అట్టలూరి ఎడిటర్‌గా వ్యవహరించారు. విజయవంతమైన డైరెక్టర్ త్రినాధరావు నక్కిన అందించిన కథ, స్క్రీన్‌ప్లే ఈ సినిమాకి ప్రధాన బలంగా నిలవనుండగా, ఉదయ్ భాగవతుల అందించిన మాటలు ప్రత్యేక ఆకర్షణగా మారనున్నాయి. దేవ్ జండ్ సంగీతం సమకూరుస్తుండగా, అనంత శ్రీరామ్, కెకె, గణేష్ సలాది, రాంబాబు గోశాల, తేజ గొర్లె వంటి ప్రముఖులు సాహిత్యమందించారు. శేఖర్ విజె, యష్ మాస్టర్, జిత్తు మాస్టర్ కొరియోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తించారు. ఈ చిత్రంలో విక్రమ్ సహిదేవ్, సంధ్యా వశిష్ట, తారక్ పొన్నప్పలతో పాటు త్రినాధ రావు నక్కిన, ఇంద్రజ అబ్బర్, మహబూబ్ బాషా, శ్రీనివాస్ వడ్లమాని, కాండ్రేగుల నాయుడు, నందిని రాయ్, సంగీత క్రిష్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. భవ్య శ్రీ మూవీ మేకర్స్, నక్కిన నెరేటివ్స్ బ్యానర్లపై కాండ్రేగుల నాయుడు, త్రినాధరావు నక్కిన సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా సెట్రామరాజు మల్లెల, ప్రొడక్షన్ డిజైనర్‌గా రఘు కులకర్ణి వ్యవహరించారు. పీఆర్‌ఓగా సాయి సతీష్ మరియు మార్కెటింగ్‌గా స్టార్ సర్కిల్ వ్యవహరిస్తున్న ఈ చిత్రం అక్టోబర్ 2న బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాలి.

## విక్రమ్ కొత్త సినిమా 'పవర్ హౌస్' టైటిల్ అనౌన్స్‌మెంట్ వీడియో విడుదల!



కోలీవుడ్ స్టార్ హీరో చీయన్ విక్రమ్ నటిస్తున్న తాజా చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. వినాయక చవితి కానుకగా మేకర్స్ ఈ సినిమాకు సంబంధించిన టైటిల్ అనౌన్స్‌మెంట్ వీడియోను విడుదల చేశారు. విక్రమ్ కెరీర్‌లో 63వ సినిమాగా వస్తున్న ఈ చిత్రానికి 'పవర్ హౌస్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. 'ఇరు ముగన్' వంటి సక్సెస్ ఫుల్ సినిమా తర్వాత విక్రమ్, దర్శకుడు ఆనంద్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో దీనిపై భారీ హైప్ ఏర్పడింది. విడుదలైన టైటిల్ ప్రోమో చాలా ఆసక్తికరంగా సాగింది. ఇందులో విక్రమ్ ఒక సాధారణ వెడ్డింగ్ క్యాటరర్‌గా తన కుటుంబంతో సరదాగా కనిపిస్తూనే, మరోవైపు తనలోని డార్క్ అండ్ వయొలెంట్ షేడ్‌ను చూపించి ఆకట్టుకున్నారు. స్టోరేజ్ రూమ్‌లో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడి కట్టేసి ఉండడం ఈ టీజర్‌లోని ప్రధాన హైలైట్‌గా నిలిచింది. ఈ చిత్రంలో ఊర్వశి, విటీవీ గణేష్, రియా షిబు తదితరులు కీలక పాత్రలు పోషిస్తుండగా, సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. ఈ టైటిల్ ప్రోమోను బట్టి సినిమాను 2027లో థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. త్వరలోనే తెలుగు వెర్షన్‌కు సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా రానున్నాయి.

## ఏషనాగుల సాంగ్.. పుష్ప, దేవర రికార్డ్స్ బ్రేక్..!



నాని హీరోగా వస్తోన్న మాస్ యాక్షన్ మూవీ ది ప్యారడైజ్. ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అందుకు తగ్గట్టుగానే ప్రమోషన్లతో దూసుకెళ్తున్నారు మేకర్స్. ఇప్పటికే రిలీజైన టీజర్, సాంగ్స్ అభిమానులు ఓ ఊపు ఊపేస్తున్నాయి. ఇటీవల రిలీజైన ఫోక్ సాంగ్ ఏషనాగుల ఏకంగా పూనకాలు తెప్పిస్తోంది. ఈ మూవీ యూట్యూబ్‌లో రికార్డులు తిరగరాస్తోంది. తాజాగా ఈ సాంగ్ మరో రికార్డ్ సొంతం చేసుకుంది. విడుదలైన కేవలం 17 రోజుల్లోనే 100 మిలియన్ వ్యూస్ సాధించిన పాటగా నిలిచింది. సింగిల్ లాంగ్వేజ్‌లో అత్యంత వేగంగా ఈ మైలురాయిని అందుకున్న టాలీవుడ్ సాంగ్‌గా రికార్డ్ సృష్టించింది. ఇదే క్రమంలో పుష్ప మూవీలోని ఊ అంటావా మావా, దేవర సినిమాలోని చుట్టమల్లే పేరిట ఉన్న రికార్డులను అధిగమించింది. కాగా.. ఈ మూవీకి శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ మూవీ సెప్టెంబర్ 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతమందిస్తున్నారు.

## విడుదలకి సిద్ధమైన 'మిస్సింగ్ మేఘన'.. వైభవంగా ప్రీ రిలీజ్ వేడుక!



టాలీవుడ్ పరిశ్రమలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న వైవిధ్యభరితమైన చిత్రం "మిస్సింగ్ మేఘన". ఫస్ట్ కాపి మూవీస్ మరియు కేడి అండ్ కో బ్యానర్లపై పంచుమర్తి నరేష్ బాబు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి వాచస్పతి దర్శకత్వం వహించారు. రామ్ కార్తీక్, అమ్ము అభిరామి, వైదిక సెంజాలియా, అంకిత్ కొయ్య తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమా సెప్టెంబర్ 18న గ్రాండ్ గా థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ తాజాగా ప్రీ రిలీజ్ వేడుకను అత్యంత ఘనంగా నిర్వహించింది. ప్రముఖ నిర్మాత దామోదర్ ప్రసాద్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో సినిమాకు సంబంధించిన విశేషాలను చిత్ర బృందం ఎంతో ఉత్సాహంగా పంచుకుంది. ముందుగా తంత్ర చిత్ర దర్శకుడు శ్రీనివాస్ గోపిశెట్టి మాట్లాడుతూ, తన స్నేహితుడైన వాసు (వాచస్పతి) దర్శకత్వంలో నరేష్ బాబు నిర్మాతగా వస్తున్న ఈ చిత్రం ఘనవిజయం సాధించి అందరికీ మంచి పేరు తెచ్చిపెట్టాలని ఆకాంక్షించారు. నటుడు ధనుష్ రఘుముద్రి మాట్లాడుతూ, ఫస్ట్ కాపీస్ బ్యానరే తనకు గుర్తింపునిచ్చిందని, అదే బ్యానర్ నుంచి వస్తున్న ఈ సినిమాను ప్రేక్షకులందరూ సెప్టెంబర్ 18న థియేటర్లలో తిలకించి విజయవంతం చేయాలని కోరారు. సింగర్ సాకేత్ మాట్లాడుతూ, ఈ చిత్రంలోని పాటలు మరియు విజువల్స్ అద్భుతంగా వచ్చాయని, సినిమాకు సపోర్ట్ చేస్తున్న పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రముఖ నటుడు గోపరాజు రమణ మాట్లాడుతూ, దర్శకుడు వాచస్పతి ఒక మంచి కుటుంబ కథను అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చే జోనర్స్ తో ఎంతో ఆసక్తికరమైన మలుపులతో తెరకెక్కించారని ప్రశంసించారు. సంగీత దర్శకుడు ఆర్.ఆర్. ధృవన్ మాట్లాడుతూ, ఈ చిత్రానికి పనిచేయడం ఒక చక్కని అనుభూతినిచ్చిందని, బెక్కం వేణుగోపాల్ సహకారంతో మంచి పాటలు అందించడం జరిగిందని తెలిపారు. ప్రముఖ నిర్మాత బెక్కం వేణుగోపాల్ మాట్లాడుతూ, ఈ సినిమాను తాను చూశానని, చాలా ఇంట్రెస్టింగ్ గా ఉండటంతో తాను కూడా సపోర్ట్ చేయడానికి ముందుకు వచ్చానని చెప్పారు. అంకిత్, రామ్ కార్తీక్ ల నటన ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని ఆయన కొనియాడారు. దర్శకుడు వాచస్పతి మాట్లాడుతూ, కథే ఈ చిత్ర విజలానికి ప్రధాన బలమని, టీమ్ అందరి సపోర్ట్ తో ఈ సినిమాను అద్భుతమైన ప్రమోషన్స్ తో ప్రేక్షకుల ముందుకు తీసుకువెళ్తున్నామని తెలిపారు. హీరో రామ్ కార్తీక్ మాట్లాడుతూ, తన తొలి చిత్రం నుంచి తనకు మద్దతుగా నిలుస్తున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ చిత్రంలో సంగీతం, పాటలు ప్రేక్షకులను ఎంతగానో అలరిస్తాయని, బెక్కం వేణుగోపాల్ మరియు ముఖ్య అతిథి దామోదర్ ప్రసాద్ అందించిన ప్రోత్సాహం ఎప్పటికీ మరువలేనని పేర్కొన్నారు.




## బాక్సాఫీస్ వద్ద 'మండాడి' మేనియా..

### 5 రోజుల్లో రూ.65 కోట్లు.. ఓటీటీ డీల్‌తో నిర్మాతకు జాక్‌పాట్!

తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో విడుదలైన స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'మండాడి' బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. సుహాస్, సూరి ప్రధాన పాత్రల్లో టాలెంటెడ్ డైరెక్టర్ మతిమారన్ పుగళేంది తెరకెక్కించిన ఈ చిత్రం, విడుదలై కేవలం ఐదు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.65 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి ట్రేడ్ వర్గాలను విస్మయానికి గురిచేసింది. బోట్ రేసింగ్ నేపథ్యంతో సాగే వినూత్న కథాంశం, అద్భుతమైన యాక్షన్ ఘట్టాలు ప్రేక్షకులను థియేటర్లకు క్యూ కట్టేలా చేస్తున్నాయి.ఞఖఅస్త్రఋఖుస్త్రవ =వంశీబతీఎవం అయితే ఈ సినిమా కమర్షియల్ విజయంతో పాటు, దీని డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్‌కు సంబంధించిన న్యూస్ ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. రూ.45 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రానికి ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ డిజిటల్ హక్కులను సొంతం చేసుకుంది. అయితే, ఈ డీల్ వెనుక ఒక ఆసక్తికరమైన బాక్సాఫీస్ లింక్ ఒప్పందం ఉన్నట్లు తెలుస్తోంది. మొదట నిర్మాత ఎల్రెడ్ కుమార్ రూ.25 కోట్లు డిమాండ్ చేయగా, నెట్‌ఫ్లిక్స్ రూ.15 కోట్లు మాత్రమే ఇవ్వడానికి ముందుకొచ్చింది. దీంతో ఇరువర్గాల మధ్య ఒక వినూత్న షరతుతో కూడిన ఒప్పందం కుదిరింది. సినిమా వసూళ్ల ఆధారంగా పారితోషికం పెరిగేలా ప్లాన్ చేశారు. బాక్సాఫీస్ వద్ద సినిమా రూ.50 కోట్లు దాటితే రూ.30 కోట్లు, అలాగే రూ.60 కోట్ల నుంచి రూ.80 కోట్ల మధ్య వసూలు చేస్తే ఏకంగా రూ.40 కోట్లు చెల్లించేలా ఒప్పందం కుదిరింది. ప్రస్తుతం ఈ చిత్రం ఐదు రోజుల్లోనే రూ.65 కోట్ల మార్క్‌ను అందుకోవడంతో, నెట్‌ఫ్లిక్స్ రూ.40 కోట్లు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పెట్టిన బడ్జెట్‌లో సగానికి పైగా కేవలం ఓటీటీ హక్కుల ద్వారానే వెనక్కి వస్తుండటంతో నిర్మాతకు ఇది అసలు సిసలు జాక్‌పాట్ అని చెప్పవచ్చు. ఇదే జోరు కొనసాగితే 'మండాడి' త్వరలోనే వంద కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయంగా కనిపిస్తోంది.